నేడు కలెక్టరేట్ వద్ద అంగన్‌వాడీల ధర్నా

ప్రజాశక్తి - మండపేట

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ నేడు శుక్రవారం కలెక్టరేట్ దగ్గర జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎపి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కృష్ణవేణి కోరారు. గురువారం విలేకరులతో ఆమె మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్ల దగ్గర అంగన్‌వాడీల సమస్యలు పరిష్కారం కోసం నేడు ధర్నాలు నిర్వహిస్తారని అన్నారు. సమస్యలపై ప్రభుత్వం ఇప్పటికైనా అంగన్‌వాడీ యూనియన్‌తో చర్చలు జరిపి సానుకూలంగా స్పందించాలని ఆమె కోరారు. అలాగే ప్రీస్కూల్ బలోపేతం చేయాలని, తల్లికి వందనం పథకాన్ని అంగన్‌వాడీ సెంటర్లకు వర్తింప చేయాలని తదితర డిమాండ్ల సాధన కోసం నిర్వహించే ధర్నాను పెద్ద సంఖ్యలో అంగన్‌వాడీ వర్కర్లంతా పాల్గొనాలని ఈ సందర్భంగా ఆమె విజ్ఞప్తి చేశారు.

దళితుల భూములు ఆక్రమణ

- డిఫామ్ భూములను తిరిగి ఇచ్చేయాలి
- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు డిమాండ్

ప్రజాశక్తి - అమలాపురం

అల్లవరం మండలం కొమరగిరిపట్నంలో మండలం తుమ్మలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కొంతమంది దళితులకు గతంలో ప్రభుత్వం ఇచ్చినటువంటి డి ఫామ్ పట్టా భూములు ఆక్రమణకు గురయ్యాయని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు అన్నారు. డిఫామ్ భూములను తిరిగి ఇచ్చేయాలని ఆయన డిమాండ్ చేశారు. డి ఫామ్ పట్టా భూములు ఆక్రమణకు గురయ్యాయని ఫిర్యాదులు రావడంతో తుమ్మలపల్లి గ్రామంలో కెవిపిఎస్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం స్థానికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం గతంలో ప్రభుత్వం గ్రామంలో 12 మందికి 94 సెంట్ల చొప్పున ఇచ్చిందన్నారు. తుమ్మలపల్లి గ్రామంలోని దళితులైన యలమంచిలి వెంకన్న (లేటు), చింతా వెర్రియ్య (లేటు) కొమరగిరిపట్నంలో డిఫామ్ పట్టా భూములు ఇచ్చిందన్నారు. అయితే ఈ భూములు గుత్తుల సత్యనారాయణ కుమారులు నాగరాజు, దుర్గారావు ఆక్రమించుకుని అనుభవిస్తున్నారని కెవిపిఎస్ వ్యవసాయ కార్మిక సంఘం బందానికి గ్రామస్తులు తెలియజేశారు. గతంలో అనేక మార్లు ప్రభుత్వాధికారులకి మొరపెట్టుకున్నామని మా భూములు మాకు తిరిగి ఇప్పించాలని కోరామన్నారు. అయినప్పటికీ నేటికీ ప్రభుత్వం మా భూములు అప్పగించడం లేదని వాపోయారు. ఈ సందర్భంగా దడాల సుబ్బారావు మాట్లాడుతూ 9/77 చట్టం ప్రకారం దళితులు భూములు అన్యాక్రాంతమైతే తిరిగి రెవెన్యూ అధికారులు లబ్ధిదారులకి అందేలా చూడాలని చట్టం చెబుతుంతోదన్నారున. కానీ కొంతమంది అధికారులు ఈ చట్టాన్ని అమలు చేయడంలో నిర్లక్ష్యం చూపుతున్నారన్నారు.. ప్రభుత్వం తక్షణం వారి భూములు తిరిగి అందించాలన్నారు. మరొకసారి ప్రభుత్వ అధికారులకు విన్నవించి పది రోజులలో స్పందించకపోతే భూములను సంఘం ఆధ్వర్యంలో ఆక్రమించుకుని పేదలకు అప్పగిస్తామని ఆయన అన్నారు. ప్రభుత్వం స్పందించి తక్షణం భూమిలేనిపేదలైన దళితులకు ఆ భూములను అప్పగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ శెట్టిబత్తుల తులసిరావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు, చింతా వీరప్రసాద్, యలమంచిలి రమేష్, బల్ల శ్రీనివాస్, యలమంచిలి మోహన్ రావు, బల్ల నాగరాజు, చెవల సురేంద్ర, నాతి సూర్యనారాయణ మూర్తి, మాకే లోకేష్, విప్పర్తి వర ప్రసాద్, పొలమూరి శ్రీనివాస్, కుంచే రెడ్డిబాబు, కుంచే సహదేవుడు, కుంచే వర్మ, కుంచే సురేష్, కుంచే రమేష్, కాకర అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

అల్లవరం మండలంలో మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు

రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలి

పోస్టర్ ఆవిష్కరించిన ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి - అమలాపురం

ఎస్ఎఫ్ఐ 25వ రాష్ట్ర మహాసభ ఈ నెల 12, 13, 14 తేదీలలో తిరుపతి ఆడిటోరియంలో జరుగుతున్నాయని, ఈ మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కన్వీనర్ కె.శంకర్ అన్నారు. అమలాపురం ప్రజాసంఘాల కార్యాలయంలో గురువారం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ ఈ మహాసభల సందర్భంగా విద్యారంగంలో వస్తున్న సమస్యలపై అధ్యయనం చేసి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తారన్నారు. ప్రధానంగా రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రియింబర్స్‌మెంట్ విడుదల, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ, జిఒ నెంబర్ 72 రద్దు చేసి పిజి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కల్పించడం, డిగ్రీ విద్యా విధానంలో వచ్చిన మార్పులు వలన విద్యార్థులు పడుతున్న ఇబ్బందులపై చర్చిస్తారన్నారు. విద్యార్థులపై జరుగుతున్నటువంటి లైంగికవేధింపులు, దాడులు ప్రధాన సమస్యగా ఉందన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ వినియోగం పెరిగి పోతుందన్నారు. ఇలాంటి అనేక సమస్యలపై ఈ మహాసభలో చర్చిస్తామని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సూర్య, కిరణ్, దిలీప్, విశ్వ, అంజిబాబు, సాయి తదితరులు పాల్గొన్నారు.

మహా సభల పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

పారిశుధ్య నిర్వహణకు చర్యలు చేపట్టాలి

ఎంఎల్ఎ దేవ వరప్రసాద్

ప్రజాశక్తి - రాజోలు

మండలంలోని అన్ని గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై కార్యదర్శులు, సర్పంచులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ సూచించారు. గురువారం రాజోలు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కడుల శ్రీదుర్గా అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై ప్రజాప్రతినిధులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజవర్గంలో తాగునీరు, విద్యుత్ సరఫరాపై ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రధాన కేంద్రమైన రాజోలు గ్రామంలో డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని అన్నారు. ఈ నెలాఖరులోగా డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు స్థల సేకరణ పూర్తి చేసి వెంటనే నిర్మాణ పనులు చేపట్టి గ్రామంలో నెలకొన్న చెత్త సమస్యను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అనంతరం ఎఒ సత్యనారాయణ 2025-26 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను ప్రవేశపెట్టగా రూ.86000 మిగులు బడ్జెట్‌కు ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో డెల్టా ప్రాజెక్ట్ ఛైర్మన్ గుబ్బల శ్రీనివాస్, తహాశీల్దార్ భాస్కర్, సిఐ నరేష్ కుమార్, పలు గ్రామాల సర్పంచ్లు, ఎంపిటిసి సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ దేవ వరప్రసాద్

మహిళల భద్రతపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - అమలాపురం

మహిళల భద్రతపై అప్రమత్తంగా ఉండాలని అమలాపురం డిఎస్‌పి టిఎస్ఆర్‌కె.ప్రసాద్ అన్నారు. గురువారం స్థానిక సత్యసాయి కళ్యాణ మండపంలో అమలాపురం సబ్‌డివిజన్ పరిధిలో పనిచేస్తున్న మహిళా పోలీసులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. డిఎస్‌పి మాట్లాడుతూ ్వమ పరిధిలో ఒంటరిగా నివసించే మహిళలు, పాఠశాలకు వెళ్లే ఆడపిల్లలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళలు, యువతిపై జరుగుతున్న సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం ప్రతి మహిళా పోలీస్ బాధ్యతగా పేర్కొన్నారు. పాఠశాలలు, మహిళా హాస్టళ్లను తరచూ సందర్శించాలని అన్నారు.ఎవరైనా ఆకతాయిలు విద్యార్థినులను ఇబ్బంది పెట్టే పరిస్థితులు గమనిస్తే స్థానిక ఎస్‌హెచ్‌ఒలకు వెంటనే సమాచారం అందించాలని సూచించారు. మహిళలు, ఆడపిల్లల రక్షణ విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం ప్రదర్శించకూడదన్నారు. సమావేశంలో అమలాపురం పట్టణ సిఐ పి.వీరబాబు, అమలాపురం రూరల్ సిఐ ప్రశాంత్ కుమార్, అమలాపురం పట్టణ ఎస్ఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్‌పి

పల్స్ పోలియోపై శిక్షణ

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

అంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం వైద్యాధికారి డాక్టర్ పిఎన్ఎస్‌డి రత్నకుమారి ఆధ్వర్యంలో హెల్త్ సూపర్‌వైజర్లు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, అంగనవాడీ సిబ్బందికి పల్స్ పోలియోపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రత్నకుమారి మాట్లాడుతూ ఐదేళ్లలోపు వయసు కలిగిన పిల్లలందరికీ ఈనెల 21న జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో పోలియో చుక్కలు వేయాలన్నారు. అనంతరం 22, 23 తేదీల్లో గృహ సందర్శన ద్వారా మిగిలిన పిల్లలు ఎవరైనా ఉంటే వారిని గుర్తించి పోలియో చుక్కలు వేయాలని న్నారు. స్థానిక ప్రజా ప్రతి నిధులచే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని సిబ్బందికి సూచించారు.కార్యక్రమంలో డాక్టర్ బి.అనంత రామకృష్ణ, సిడిపిఒ యు.పూర్ణిమ, డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి.రామారావు తదితరులు, పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - మామిడికుదురు

లూటుకుర్రులో ఎన్‌జిఆర్ కాలనీ నుంచి కడలి వారి గ్రూపు వరకు నిర్మిస్తున్న సిమెంట్ కాంక్రీట్ రోడ్డు నిర్మాణ పనులకు గురువారం సర్పంచ్ అడబాల తాతకాపు శంకుస్థాపన చేశారు. ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ ఎన్ఆర్ఇజిఎస్ నిధుల నుంచి రూ.50 లక్షలు ఈ రోడ్డు నిర్మాణానికి మంజూరు చేశారని సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యుడు నామన వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు విల్ల సుబ్బారావు, బోనం బాబు, ఉపసర్పంచ్ కోట రామ్మోహన్రావు తదితరులు పాల్గొన్నారు.

పిచికారీ చేయిస్తున్న పంచాయతీ సిబ్బంది

ఎర్రపోతవరంలో దోమల నిర్మూలనకు చర్యలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని ఎర్ర పోతవరం గ్రామంలో గురువారం దోమల నిర్మూలనకు అధికారులు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా దోమల నిర్మూలన మందు పిచికారీ చేశారు. గ్రామ కార్యదర్శి నరాల జయరాజు మాట్లాడుతూ రోజు రోజుకూ దోమలు ఉధృతి పెరుగుతుందని దీన్ని అరికట్టేందుకు మలాథియాన్ దోమల మందును డ్రెయినేజీల్లోనూ, చెత్తకుప్పల పైనా పిచికారీ చేస్తున్నామన్నారు. పారిశుధ్య పనులను ఎప్పటికప్పుడు గ్రామ సర్పంచ్ పిల్లి రాంబాబు ఆదేశాల మేరకు సిబ్బంది ఎప్పటికప్పుడు చెత్తాచెదారం తొలగించి, దోమల మందులు పిచికారీ చేస్తున్నారని అన్నారు. దీంతోపాటు బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్నామనివివరించారు. అదేవిధంగా గ్రామంలోని అన్ని వీధులను పరిశుభ్రంగా ఉంచేందుకు గ్రామస్తులు సహకరించాలని అన్నారు. ప్లాస్టిక్ వ్యర్థపదార్థాలను డ్రెయినేజీల్లో వేయవద్దన్నారు. సిబ్బంది ఎప్పటికప్పుడు చెత్తను తీసుకువెళ్తారని గ్రామస్తులు వారికి సహకరించాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. మొత్తం వారం రోజులపాటు గ్రామం అంతా దోమల మందు పిచికారీ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

రోడ్ల నిర్మాణంలో క్వాయర్ మ్యాట్ల వినియోగం

పనులను పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి - అల్లవరం

జిల్లాలో బిటి, సిసి రోడ్ల నిర్మాణంలో క్వాయర్ టెక్నాలజీ మ్యాట్ల వినియోగం ప్రాధాన్యత సంతరించుకుందని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ అన్నారు. రోడ్ల సాధారణం కన్నా ఐదు సంవత్స రాలు మన్నిక పెరుగుతోందని ఆయన వెల్లడించారు. గురువారం అల్లవరం మండల పరిధిలోని ఎంట్రీకోన ఓడలరేవు ప్రాంతాలలో క్వాయర్ టెక్నాలజీ మ్యాట్లతో నిర్మిస్తున్న రోడ్ల నిర్మాణ పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఎంట్రీ కోన గ్రామంలో క్వాయర్ టెక్నాలజీ జియో టెక్స్టైల్ మ్యాట్స్ ఉపయోగించి సుమారు అర కిలోమీటర్ మేర రూ.1.46 కోట్లతో నిర్మిస్తున్న బిటి రోడ్డు నిర్మాణ పనులను ముం దుగా పరిశీలించారు. అనంతరం క్వాయర్ టెక్నాలజీ మ్యాట్లు వినియోగ తీరును గురించి వివరాలను తెలుసుకున్నారు. ఇటీవల నిర్వహించిన జిల్లా కలెక్టర్ల సదస్సులో క్వాయర్ టెక్నాలజీ మ్యాట్ల గురించి సిఎం నారా చంద్రబాబుతో చర్చించామని అన్నారు. ఆ మేరకు జిల్లాలో రోడ్ల నిర్మాణాలను బలోపేతం చేసే సాధారణం కన్నా కనీసం ఐదు సంవ త్సరాలు అదనంగా మన్నిక ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఈ క్వాయర్ టెక్నాలజీ మ్యాట్ల వినియోగం మూలంగా మట్టి తొందరగా రోడ్డుకి ఇరువైపులా జారి పోకుండా ఉంటుందన్నారు. రోడ్డుకు మరింత పటిష్టతను సమకూర్చి సాధారణం కన్నా మరో ఐదేళ్ల పాటూ మన్నిక ఉండేలా దోహద పడుతుందన్నారు. డెల్టా ప్రాంతమైన కోనసీమ జిల్లాలో ఈ క్వాయర్ టెక్నాలజీ సత్ఫలితాలను ఇచ్చిందన్నారు. పంచాయతీరాజ్ రహదారులు భవనాలశాఖ, జల వనరులు డ్రెయినేజీ విభాగాల సమన్వయంతో వివిధ రకాల రహదారులు, కాలువ ఏటి డ్రైనేజీ గట్ల పటిష్టతలో ఈ క్వాయర్ టెక్నాలజీ మ్యాట్ల వినియోగించే విధంగా చర్యలు చేపట్టామన్నారు. జిల్లాలో చేపట్టే రోడ్డు పనులకు క్వాయర్ మ్యాట్లు వినియోగాన్ని ప్రతిపాదనలలో చేరుస్తూ ఆ మేరకు నిధులు మంజూరుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. తాటికోన ఎంట్రీకోన ప్రజలకు ఇంటర్ కనెక్షన్ రోడ్డు నిర్మాణం శరవేగంగా జరుగుతోందన్నారు అనంతరం ఓడలరేవు గ్రామంలో 12 అడుగులు ఉన్న సిసి రోడ్డును గ్రామస్తులతో చర్చించి ఒప్పించి 24 అడుగులు పెంచి నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. డెల్టా ప్రాంతంలో క్వాయర్ టెక్నాలజీతో మ్యాట్లు వినియోగించడం వల్ల అటు డ్వాక్రా సంఘాలకు పరోక్షం గా ఉపాధి లభిస్తుందన్నారు. రోడ్డు నిర్మాణ స్థితిగతులు పటిష్టత అంశాలపై పంచాయతీరాజ్ ఇంజినీర్లు కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా పంచాయతీ రాజ్ పర్యవేక్షక ఇంజినీర్ పులి రామకష్ణారెడ్డి, ఉప కార్య నిర్వహక ఇంజినీర్ అన్యం రాంబాబు, సహాయ ఇంజినీర్ దుర్గా కొండలరావు, ఇరు గ్రామాల సర్పంచులు, స్థానిక ప్రజాప్రతిని ధులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు పరిశీలిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్

బదిలీపై వెళ్లిన డిఇఒకు ఘన సత్కారం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

బదిలీపై వెళ్లిన డిఇఒ డాక్టర్ షేక్ సలీమ్ బాషాను నూతనంగా నియమితులైన డిఇఒ పి.నాగేశ్వర రావుతో పాటు అధికారులు ఘనంగా గురువారం సత్కరించారు. నగర పంచాయతీ పరిధిలోని ఎయిమ్స్ ఇంజినీరింగ్ కళాశాలలోని జిల్లా కార్యాలయాల ప్రాంగణంలోని డిఇఒ కార్యాలయం ఎడి నక్కా సురేష్ అధ్యక్షతన సలీమ్ బాషా బదిలీ అయిన సందర్భగా వీడ్కోలు సభ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సలీమ్ బాషా అంకిత భావంతో అందించిన సేవలను కొనియాడారు. అనంతరం కొత్త డిఇఒగా బాధ్యతలు చేపట్టిన నాగేశ్వరరావుతో పాటు జిల్లా ట్రెజరీ అధికారి శ్రీనివాస్, జిల్లా వైద్యధికారి దుర్గారావు దొర, విద్యాశాఖధికారులు డాక్టర్ సలీమ్ బాషా ఘనంగా సత్కరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డిఇఒ నాగేశ్వరరావు మాట్లాడుతూ పది ఫలితాల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపిన బాషా స్ఫూర్తితో, వచ్చే ఏడాడి పది ఫలితాల్లోను మెరుగైన ఫలితాలు సాధించి, విద్యాశాఖను ప్రగతి పథంలో నిలిపేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఇబి సెక్రటరీ బి హనుమంతురావు, ఉప విద్యాశాఖాధికారులు పి.రామలక్ష్మణమూర్తి, జి సూర్య ప్రకాశరావు, జిల్లా సైన్స్ అధికారి జీవిఎస్.సుబ్రహ్మణ్యం, సమగ్ర శిక్షా ఎఎంఒ పి.రాంబాబు, ఎంఇఒలు, జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్షా కార్యాలయ ఉద్యోగులు, సిఆర్ఎంటిలు, పార్ట్‌టైమ్ ఇనస్ట్రక్టర్లు, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సలీంబాషాను సత్కరిస్తున్న అధికారులు, ఉద్యోగులు

ఆత్మరక్షణకు కరాటే దోహదం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

విద్యార్థులు చదువుతో పాటు, ఆత్మ రక్షణకు కరాటే ఎంతో దోహదం చేస్తుందని కరాటే మాస్టారు జి.రారాజు అన్నారు. ఇటీవల అనపర్తిలో జరిగిన అట్లాజీ ఆంధ్రప్రదేశ్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో ముమ్మిడివరం విబ్జియార్స్ స్కూల్‌కి చెందిన విద్యార్థులు సత్య అభినవ్, పౌశ్య (గోల్డ్ మెడల్), శివరామరాజు (సిల్వర్ మెడల్) సాధించి, ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్ విష్ణుప్రియలతో పాటు సీనియర్ కరాటే మాస్టర్లు పివిఎస్ఎన్.వర్మ, సిహెచ్. పనస రాముడు, జి.దాస్, కె.శ్రీనివాస్, బి.వెంకటేశ్వరరావు తదితరులు అభినందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఎంపిపి ఎన్నిక

కపిలేశ్వరపురం ఎంపిపిగా వెంకటలక్ష్మి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపిపి పదవికి గురువారం నిర్వహించిన ఎన్నిక ప్రశాంతంగా జరిగింది. ఈ ఏడాది అక్టోబర్ 13న ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి తన పదవికి రాజీనామా చేశారు. ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి, డివిజనల్ డెవలప్మెంట్ అధికారి వి.విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు. జెసి నిషాంతి ఎన్నికలను పర్యవేక్షించారు. ఎంపిటిసి సభ్యుల మొత్తం 19గాను కోరం 10 మంది సభ్యులు అవసరం అయ్యారు. అయితే వైసిపికి చెందిన 12 మంది సభ్యులు హాజరయ్యారు. తాతపూడి ఎంపిటిసి సభ్యురాలు జిత్తుక వెంకటలక్ష్మిని కేదార్లంక ఎంపిటిసి సభ్యుడు యంర్రంశెట్టి నాగేశ్వరరావు ప్రతిపాదించగా నేలటూరు ఎంపిటిసి సభ్యురాలు రుద్రాక్షల వీర గౌరీకుమారి బలపరిచారు. ఎలాంటి అభ్యంతరాలు రాకపోవడంతో వెంకటలక్ష్మిని ఎంపిపిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారుల ప్రకటించారు. ఆమెకు ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నిక లు జరగడంతో జెసి నిషాంతి హర్షం వ్యక్తం చేశారు. సజావుగా పరిపాలన సాగించాలని ఆకాంక్షించారు. ఈ ఎన్నికల్లో ఎంపిడిఒ హెచ్.భానోజీరావు, తహాశీల్దార్ జి.శ్రీనివాస్, ఎఒ రాజేంద్రప్రసాద్, జడ్‌పిటిసి సభ్యుడు పుట్టపూడి అబ్బు, వైసిపి ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు. అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అంగర ఎస్ఐ హరీష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన ఎంపిపి వెంకటలక్ష్మిని ఎంపిడిఒ, తహాశీల్దార్, జెడ్‌పిటిసి, ఎంపిటిసి సభ్యులు తదితరులు ఈసందర్భంగా అభినందించారు.

వెంకటలక్ష్మికి పుష్పగుచ్ఛం అందిస్తున్న అధికారులు తదితరులు

మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

రాష్ట్రంలో మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ ఛైర్మన్ కొల్లు పెద్దిరాజు తెలిపారు. మండలంలోని తీర గ్రామాలైన వాసాల తిప్ప, ఎస్.యానాం, ఎన్.కొత్తపల్లి మత్స్యకార గ్రామాలలో గురువారం రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ లంకే భీమరాజుతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మత్స్యకార కుటుంబాలతో మాట్లాడి వారి జీవన స్థితిగతులను అడిగి తెలుసు కున్నారు. చేపలు వేటాడే బోట్ లకు రిజిస్ట్రేషన్ చేయించాలని, ఆయిల్ కంపెనీల ద్వారా మత్స్య సంపద తరిగిపోతుందని, ఆయిల్ కంపెనీలు మత్స్యకార కుటుంబాలకు భృతి కల్పించాలని పలువురు మత్స్యకార నాయకులు ఛైర్మన్ పెద్దిరాజుకు తెలిపారు. నష్టపోయిన మత్స్యకారులకు రిలయన్స్ సంస్థ అందిస్తున్న పరిహారం ఒక్క ముమ్మిడివరం నియోజకవర్గానికే పరిమితం కాకుండా అదే పరిస్థితిలతో నష్టపోతున్న అమలాపురం నియోజకవర్గ మత్స్యకారులకు కూడా అందించాలని కోరారు. ఈ సందర్భంగా పెద్దిరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న మత్స్యకారుల సమస్యలను సిఎం చంద్రబాబు దృష్టికి వెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. మత్స్యకారుల కుటుంబాల పిల్లల విద్యాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట ఎఫ్‌డిఒలు బి.హేమానంద్, పిడికె.ప్రసాద్, మత్స్యకార సంఘాల నాయకులు ఉన్నారు.

మత్స్యకారులతో మాట్లాడుతున్న పెద్దిరాజు

విద్యార్థినికి రమణారావు రూ.25 వేల సాయం

ప్రజాశక్తి - అమలాపురం

పేద విద్యార్థిని చదువు కొనసాగించేందుకు అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు, గుడ్‌సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు గురువారం ఆర్థిక సాయం అందజేశారు. అమలాపురం రూరల్ మండలం ఇందుపల్లి గ్రామానికి చెందిన ఆర్థిక స్తోమత లేని విద్యార్థిని జల్లి రమ్య ఝాన్సీ రాణి నర్సింగ్ కళాశాలలో బిఎస్‌సి నర్సింగ్ కోర్సు చదువుతోంది. చదువు కొనసాగించేందుకు అమలాపురంలోని గుడ్‌సీడ్ ఫౌండేషన్ కార్యాలయంలో విద్యార్థిని రమ్యకు రూ.25వేల చెక్కును రమణారావు అందజేశారు. విద్యలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థినికి సూచించారు. రమ్య, ఆమె తండ్రి వెంకటేశ్వరరావు, కుటుంబ సభ్యులు రమణారావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కంచర్ల జాన్సన్, నేరేడుమిల్లి శ్రీను, పరమట రాజేష్, బాలాజీ, గణేష్,విప్పర్తి రమేష్, అంజి, నాని తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి చెక్కు అందజేస్తున్న రమణారావు

13 నుంచి ఉపాధ్యాయులకు ఆటల పోటీలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

ఈనెల 13, 14 తేదీల్లో డివిజన్ స్థాయి ఉపాధ్యాయులకు ఈ నెల 13, 14 తేదీల్లో ఆటలు పోటీలు నిర్వహిస్తున్నామని ఎంఇఒ తాడి వీర్రాఘవ రెడ్డి తెలిపారు. ఈ మేరకు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సమావేశం నిర్వహించారు. పిఇటి ఆని శ్రీనివాస్ మాట్లాడుతూ పురుషులకు క్రికెట్, మహిళలకు త్రోబాల్ హైస్కూల్ గ్రౌండ్‌లో జరుగుతాయన్నారు. రామచంద్రపురం, కె.గంగవరం, రాయవరం, మండపేట, కపిలేశ్వరపురం మండలాల నుంచి ఎంపికైన ఉఽ్యాయులు ఇందులో పాల్గొంటారని వివరించారు. కార్యక్రమంలో కె.గంగవరం, రాయవరం, మండపేట ఎంఇఒలు, రామచంద్రపురం మండల ఇన్‌ఛార్జి సిహెచ్.లక్ష్మి శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయ సంఘ కార్యదర్శి సత్యనారాయణ, ఐదు మండలాల ఇన్‌ఛార్జులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముగిసిన పవిత్రోత్సవాలు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని ర్యాలి గ్రామంలో ఉన్నశ్రీ జగన్మోహిని కేశవ స్వామి పవిత్రోత్సవాలు మూడవరోజు గురువారం ఘనంగా ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా ఉదయం నుంచి పూజా కార్యక్రమాలను పండితులు నిర్వహించారు. ఆలయ ఛైర్మన్ మెర్ల నాగేశ్వరావు దంపతులు, కార్యనిర్వహణ అధికారి భాగవతుల వెంకటరమణ మూర్తి దంపతులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు..

అన్నదానానికి విరాళం

శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయానికి వచ్చే యాత్రికులకు అన్నదానం నిర్వహించేందుకు బొమ్మూరు కు చెందిన గురువారం మండిగ సాహితి, మండిగ సాహిత్యల జ్ఞాపకార్థం కొమ్మిశెట్టి లోవ మాధవి రూ.20,232 కార్య నిర్వహణ అధికారి బివి.వెంకటరమణమూర్తికి గురువారం అందజేశారు. దాతలకు ఆశీర్వచనం చేయించి, శ్రీ స్వామి వారి శేష వస్త్రం అందజేశారు.

నేడు మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా దర్బార్

ప్రజాశక్తి - ఆలమూరు

ప్రజా సమస్యలను అధికారుల సమక్షంలో పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం చేపట్టిన ప్రజా దర్బార్ ఈనెల 12 శుక్రవారం ఉదయం 10 గంటలకు కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానంద రావు సమక్షంలో మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తారని ఎంపిడిఒ ఎ.రాజు గురువారం తెలిపారు. సమస్యలపై అర్జీలు అందజేయాల్సిన వారు వారు ఉదయం 10 గంటలకు జరిగే ప్రజాదర్బార్‌కు హాజరు కావాలని అన్నారు. ఆయన వెంట ఎఒ మెహర్ ప్రకాష్ ఉన్నారు.

కాకినాడ జిల్లాలో విలీనం చేయాలి

కుందూరులో జెఎసి నాయకుల నిరసన

ప్రజాశక్తి - రామచంద్రపురం

నియోజకవర్గం కాకినాడ జిల్లాలో కలపాలని డిమాండ్ చేస్తూ కుందూరు గ్రామంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. జెఎసి కన్వీనర్ మాగాపు అమ్మిరాజు, కో-కన్వీనర్ బత్తుల సిద్ధు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల దీర్ఘకాలిక డిమాండ్‌ను నిర్లక్ష్యం చేస్తోందన్నారు. ఐదు నెలలుగా జెఎసి ఆధ్వర్యంలో జరిగిన నిరంతర ఉద్యమాలు, 52 గ్రామ పంచాయతీలు, రెండు మండల ప్రజా పరిషత్, రామచంద్రపురం మున్సిపాలిటీ చేసిన ఏకగ్రీవ తీర్మానాలను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. మంత్రి వాసంశెట్టి సుభాష్ సుముఖత చూపకపోవడం ప్రజలలో నిరాశ, ఆగ్రహాలను పెంచుతోందని వెల్లడించారు. కాకినాడ జిల్లాలో విలీనం జరగకపోతే రామచంద్రపురం, కె.గంగవరం మండలాలు దిక్కు లేనివిగా మారే ప్రమాదం ఉందన్నారు. రామచంద్ర పురం రెవెన్యూ డివిజన్ కూడా అదృశ్యమయ్యే అవకాశం ఉందని జెఎసి హెచ్చరించింది.ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే రామచంద్రపురం నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లా విలీనం ప్రకటించాలని జెఎసి స్పష్టం చేసింది. అలా చేయకపోతే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తమ తీర్పుతో కూటమి ప్రభుత్వానికి గట్టి బుద్ధి చెబుతారని హెచ్చరించింది. రెవెన్యూ డివిజన్ కంటే జిల్లాలో విలీనం ప్రజలకు సమగ్ర ప్రయోజనకరమని, అలా చేస్తే కాకినాడ చేరువ కావడంతో పాటు రామచంద్రపురం డివిజన్ కూడా శాశ్వతంగా నిలుస్తుందని జెఎసి నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలీ సంఘం నాయకులు వెంటపల్లి భీమశంకరం, ఐఎఫ్‌టియు నాయకులు చింతా రాజారెడ్డి, వీర వెంకట సత్యనారాయణ, వెంకట్రావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నా

అఖిలపక్ష ఆధ్వర్యంలో పోస్ట్ కార్డు ఉద్యమం

రామచంద్రపురం నియోజకవర్గం కాకినాడ జిల్లాలో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ జెఎసి ఆధ్వర్యంలో పోస్ట్ కార్డు ఉద్యమం నిర్వహించి సంతకాలు సేకరించారు. కార్యక్రమంలో లో మాగాపు అమ్మి రాజు, బత్తుల సిద్ధు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు దోమ్మలపాటి సత్యనారాయణ, రైతు కూలీ సంఘం నాయకులు వెంటపల్లి భీమశంకరం, ఐఎఫ్‌టియు నాయకులు చింతా రాజారెడ్డి, కాపవరం నాయకులు విష్ణు, షేక్ వల్లి, లాయర్స్ గంగాధర్, శేషు, కె.సత్యనారాయణ, షేక్ శ్రీనివాస్, వికలాంగుల హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు పలివెల రాజు, ఎంఆర్‌పిఎస్ నాయకులు ఆనంద్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పోస్ట్‌కార్డు ఉద్యమంలో సంతకాలు సేకరిస్తున్న జెఎసి నాయకులు

రోడ్ల నిర్మాణానికి నిధుల మంజూరు

ప్రజాశక్తి - కొత్తపేట

నియోజకవర్గంలో పలు రహదారుల నిర్మాణానికి పంచాయతీరాజ్ శాఖ నుంచి నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు గురువారం జిఒ విడుదల అయ్యింది. నియోజకవర్గంలో పలు రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాల్సిందిగా గతంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు కలిసిన సందర్భంగా కోరారు. నిధులు మంజూరు చేస్తానని డిప్యూటీ సిఎం ఎంఎల్‌ఎకు హామీ ఇచ్చారు. నేడు నిధులు మంజూరు కావడంతో ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌లకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పొడగట్లపల్లి నుంచి జానిరెడ్డివారిపాలెం వరకూ 0.821 కి.మీల రహదారి నిర్మాణానికి రూ.60లక్షలు. జాతీయరహదారి 216 గౌతమి గోదావరి నుంచి వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి గుడి వరకు ఏటిగట్టు రహదారి 7 కి.మీలకు రూ.6కోట్లు. పలివెల నుంచి పూజారిపాలెం వరకూ 2.975 కిమీల రహదారి నిర్మాణానికి రూ.1.64కోట్లు. నక్కవారిపేట నుంచి మసాయిపేట యెలిశెట్టివారిపాలెం బిళ్ళకర్రు వరకూ 2.122 కి.మీ రహదారి నిర్మాణానికి రూ.1.4 కోట్లు. పలివెల నుంచి పెదపేట వరకూ 1.635 కి.మీ రహదారి నిర్మాణానికి రూ.1.16కోట్లు. అమలాపురం కెనాల్ డేగలవారివారిపాలెం బ్రిడ్జ్ నుంచి శ్రీరామ్ నగర్ వరకూ 1.390 కి.మీ రహదారి నిర్మాణానికి రూ.76 లక్షలు. ఆత్రేయపురం ఎస్‌సి పేట నుంచి ర్యాలీ పుంత మెర్లపాలెం వరకు 1.935 కి.మీ రహదారి నిర్మాణానికి రూ.1.64 కోట్లు. ఆత్రేయపురం నుంచి యూజీ పాలెం వరకూ 0.946 కి.మీ రహదారి నిర్మాణానికి రూ.52 లక్షలు, ఆలమూరు మండలం పినపళ్ళ నుంచి వరహాల కాలువ రహదారి వరకూ 2.003 కి.మీల రహదారి నిర్మాణానికి రూ.1.21కోట్లు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. మొత్తం 9 రహదారుల నిర్మాణానికి రూ.14.93 కోట్లు మంజూరయ్యాయని అన్నారు. రహదారి నిర్మాణ పనులకు సంబంధించి త్వరలోనే టెండర్లు పిలుస్తామన్నారు. రహదారి నిర్మాణ పనులు మొదలు పెడతామని ఎంఎల్‌ఎ బండారు సందర్భంగా తెలియజేశారు.

నేరాలు ఘోరాలు

పేకాట స్థావరంపై దాడి

ప్రజాశక్తి - చాగల్లు

మండలంలోని గౌరుపల్లి శివారు నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై పోలీసులు గురువారం దాడి చేశారు. పేకాట ఆడుతున్న ముగ్గిరిని అరెస్టు చేశారు. వారి నుంచి రూ.3,060 నగదు స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ కె.నరేంద్ర తెలిపారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

బాలుని మృతి కేసులో జైలు, జరిమానా

ప్రజాశక్తి-కడియం

మండలంలోని మాధవ రాయుడుపాలెం గ్రామానికి చెందిన బాలుడు మృతికి కారణమైన వారికి జైలు శిక్ష, జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు నిచ్చారని కడియం సిఐ అల్లు వెంకటేశ్వరరావు తెలిపారు. 2018లో మాధవ రాయుడుపాలెం గ్రామానికి చెందిన శీలం సంతోష్‌కుమార్ అనే బాలుడు జేగురుపాడులో పెట్రోల్ దొంగతనం చేస్తున్నాడని అనుమానంతో గ్రామానికి చెందిన రాయి వెంకన్న, నల్లి శేఖర్ తీవ్రంగా కొట్టారు. అనంతరం బాలుడు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. దీనిపై అప్పటి సిఐ ఎం.సురేష్ కేసు నమోదు చేశారు. నేరం రుజువు కావడంతో నిందితులకు ఏడేళ్ల జైలు, ఒక్కొక్కరికి రూ.5వేల జరిమానా విధిస్తూ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జ్ గంధం సునీత తీర్పునిచ్చారని తెలిపారు.

ప్రాణాలు తీసిన అతివేగం

ప్రజాశక్తి - జగ్గంపేట

అతి వేగం కాస్తా ఇద్దరి ప్రాణాలు తీసింది. వేగాన్ని అదుపు చేయలేక కారు స్కూటర్‌ను ఢీకొట్టి పక్కనే ఉన్న పొలాల్లోకి దూసుకుపోయిన ఘటన గురువారం మండలంలోని రామవరం వద్ద చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఏలేశ్వరానికి చెందిన దొండపాటి శ్రీను, అతని తాత బొల్లం నూకరాజులు స్కూటర్‌పై రామవరం వెళ్లారు. అక్కడ రోడ్డు చెంతన ఆగారు. ఈ సమయంలో విశాఖ వైపు నుంచి వస్తున్న కారు వేగంగా వచ్చి వీరిని ఢీకొని పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో నూకరాజు(64) అక్కడికక్కడే మృతి చెందాడు. శ్రీను గాయాలతో బయటపడ్డాడు. కారులో ఉన్న ముగ్గురికి గాయాలయ్యాయి. వారిని రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వీరిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో బి.శ్రీదేవి(35) మృతి చెందింది. ఎస్ఐ రఘునాథరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయి తరలిస్తున్న ఏడుగురు అరెస్ట్

ప్రజాశక్తి - జగ్గంపేట

కిర్లంపూడి మండలం బురుగుపూడి వద్ద గంజాయి తరలిస్తున్న ఏడుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. పెద్దాపురం డిఎస్‌పి శ్రీహరి రాజు గురువారం పోలీసు స్టేషన్ వద్ద వివరాలు వెల్లడించారు. 24.690 కేజీల గంజాయిని బైకులపై తీసుకు వెళ్తుండగా బూరుగుపూడి వద్ద పట్టుకున్నట్టు తెలిపారు. ఏడుగురిని అరెస్ట్ చేసి మూడు బైకులు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఎస్ఐ జి.సతీష్‌ను డిఎస్‌పి అభినందించారు. సమావేశంలో సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

బైకుల చోరీ కేసులో జైలు శిక్ష

ప్రజాశక్తి-పిఠాపురం

బైకుల చోరీ కేసులో ముద్దాయిలకు పిఠాపురం అడిషనల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వివి అపర్ణ జైలు శిక్ష, జరిమానా విధించినట్టు సిఐ జి.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. పిఠాపురం సర్కిల్ పోలీస్ స్టేషన్లతో పాటు వివిధ పోలీస్ స్టేషన్లలో సుమారు 48 బైకులు దొంగిలించినట్లు కేసులు నమోదు అయ్యాయన్నారు. ఈ కేసుల్లో అగ్రహారం నివాసి శొంటిని గంగాధర్, అతనికి సహకరించిన గణేశుల ఆనంద్ కుమార్, కార్తిక సత్తిబాబు, కురుమళ్ల వీరబాబును అరెస్టు చేసి 48 బైకులు స్వాధీనం చేసుకున్నామన్నారు. వారిపై నేరం రుజువు కావడంతో మొదటి ముద్దాయికి ఒక్కో కేసుకూ 13 నెలల చొప్పున జైలుశిక్ష, సహకరించిన మరో ముగ్గురు ముద్దాయిలకు ఒక్కో కేసుకూ ఒక్కొక్కరికీ రూ.2 వేల చొప్పున జరిమానా విధించారన్నారు.

రెండు బైకులు ఢీకొని ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక జీవిఆర్ జంక్షన్ వద్ద గురువారం రెండు బైకులు ఢీకొని ఇద్దరికి గాయాలయ్యాయి. అడ్డతీగల మండలం గొంటువానిపాలెంకు చెందిన ఒక వ్యక్తి బైకుపై జగ్గంపేట వైపుకు వెళ్తుండగా మరో బైకుపై వెళ్తున్న ఇద్దరు వెనుక నుంచి వచిచ ఢీకొట్టారు. దీంతో ఢీకొట్టిన ఇద్దరికీ గాయాలయ్యాయి. వారిని గండేపల్లి మండలం జెడ్.రాగంపేట ప్రభుత్వాసుపత్రికి చికిత్స కోసం తరలించారు.

నగరం లో గ్రావెల్ రోడ్డు పరిశీలిస్తున్న సర్పంచ్, కార్యదర్శి

సిసి రోడ్డుగా ఆధునికీకరించాలని విజ్ఞప్తి

ప్రజాశక్తి - మామిడికుదురు

మొల్లేటి వారి మెరక శివారు రెండు పెట్రోల్ బంకుల మధ్య ఉన్న ప్రాంతానికి సంబంధించిన గ్రావెల్ రోడ్డును సిసి రోడ్డుగా ఆధునికీకరించాలని ఆ ప్రాంత వాసులు, వ్యాపార సంస్థల వారు సర్పంచ్, కార్యదర్శిని విజ్ఞప్తి గురువారం నగరం సర్పంచ్ జాలెం రమణకుమారి, పంచాయతీ కార్యదర్శి కూనపరెడ్డి సురేష్ కుమార్ గ్రావెల్ రోడ్డును పరిశీలించారు. స్థానికులు, వ్యాపారుల విజ్ఞప్తి మేరకు గ్రావెల్ రోడ్డును సిసి రోడ్డు నిర్మించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వారి వెంట మొల్లేటి శ్రీనివాస్, కోళ్ల సురేష్ బాబు, జాలెం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్‌సి ఇజ్రాయల్‌కు సన్మానం

ఘనంగా మాదిగల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి - అమలాపురం

అమలాపురం కొంకాపల్లి శ్రీ సత్తెమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో గురువారం మాదిగల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్ విచ్చేసి మాట్లాడారు. రాజకీయంగా వివిధ రాజకీయ పార్టీలు ఈ జిల్లాలో మాదిగలను చిన్నచూపు చూస్తున్నాయని, ఇది దుర్మార్గమని అన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో డిలిమిటేషన్ అవుతుంటే రెండు అసెంబ్లీ స్థానాలు, పార్లమెంట్ స్థానాలు పెరుగుతున్నాయని అన్నారు. పెరిగిన స్థానాలతో పాటు ఒక పార్లమెంట్ స్థానాన్ని రాజకీయ పార్టీలు మాదిగలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే వైఎస్.జగన్ జిల్లాకు ఎంఎల్‌సి ఇచ్చి తమ ప్రాధాన్యతను పెంచుకున్నారని కొనియాడారు. ఇతర పార్టీలు మాదిగల పట్ల తమ వైఖరి ఏమిటో తేల్చాలని అన్నారు. కార్యక్రమంలో మడికి శ్రీరాములు, యార్లగడ్డ రవీంద్ర, చెయ్యేటి శ్రీనుబాబు, బడుగు శ్రీను, నేదునూరి నథానిల్, పలివెల సుధాకర్, బడుగుసాయి, కముజు శ్రీను, చేట్ల సత్యనారాయణ, మంద గాంధీ తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎ వేగుళ్లను సత్కరిస్తున్న కౌన్సిలర్లు, డైరెక్టర్లు

ఎంఎల్‌ఎ వేగుళ్లకు ఘన సత్కారం

ప్రజాశక్తి - మండపేట

మండపేట మున్సిపాలిటీని గ్రేడ్-2 నుంచి స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేయడానికి కృషి చేసి సాధించిన రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్‌ఎ వేగుళ్ళ జోగేశ్వరరావును గురువారం టిడిపి కార్యాలయంలో కౌన్సిలర్లు, కార్పొరేషన్ డైరెక్టర్లు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటివరకు గ్రేడ్-2గా ఉన్న మండపేట మున్సిపాలిటీని స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీ గా అప్ గ్రేడ్ చేయించిన ఘనత ఎంఎల్‌ఎ వేగుళ్లకే చెందుతుందన్నారు. ఆయనకు మండపేట పట్టణ ప్రజల పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో మండపేట పట్టణాన్ని అభివృద్ధి చేయడానికి, నిధులు మరింత ఎక్కువ తీసుకురావడానికి దోహదపడుతుందన్నారు. అనంతరం గత ఎన్నికల్లో ఎంఎల్‌ఎ వేగుళ్ళ ఇచ్చిన హామీ ప్రకారం మండపేట నియోజకవర్గాన్ని రాజమండ్రి కేంద్రంగా గల తూర్పు గోదావరి జిల్లాలో విలీనం కొరకు ముఖ్యమంత్రిని ఒప్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ఎంఎల్‌ఎ వేగుళ్ళను ప్రజలంతా అభినందిస్తున్నారన్నారు.

క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎంఎల్‌ఎ

పట్టణంలో క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్‌లో బిషప్ డాక్టర్ డేనియల్ పాల్ ఆధ్వర్యంలో గురువారం పాస్టర్ ఫెలోషిప్ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్‌ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కేక్ కట్ చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంఎల్‌ఎ వేగుళ్లను ఘనంగా సత్కరించారు.

ఉత్సాహంగా క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - ఆలమూరు

సర్పంచ్ లావణ్య కుమార్ రాజా దంపతులకు సత్కారం

ఐక్య మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఇటీవల శంకుస్థాపన చేసిన క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ స్థలంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా ప్రెసిడెంట్ బిషప్ జె.డానియల్ పాల్ హాజరై సందేశాన్ని అందించారు. ఇందులో భాగంగా గ్రామ సర్పంచ్ లావణ్య కుమార్ రాజా దంపతులు విచ్చేసి హాజరై క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. క్యాబినెట్ నాయకులు సుందర విజయం, రీజనల్ ఛైర్మన్ జానుబాబు, జిల్లా నాయకులు ఎస్.జె.సుధాకర్, టి.రత్నం తదితరులు ప్రసంగించారు. అనంతరం స్థలం మంజూరులో పంచాయతీ తీర్మానాన్ని ఆమోదింప చేసిన సర్పంచ్ లావణ్య కుమార్ రాజా సేవలను కొనియాడుతూ వారిని ఘనంగా సత్కరించారు.

ఎంపిపికి ఎంఎల్‌సి తోట అభినందన

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం నూతన ఎంపిపిగా ఎన్నికైన జిత్తుక వెంకటలక్ష్మిని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు గురువారం అభినందించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ఛాంబర్ లో ఆమెను కలిసి సన్మానించారు. అనంతరం ఎంఎల్‌సి తోట విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సభ్యులంతా ఐక్యంగా ఉండి ఎన్నికల్లో పాల్గొనడం సంతోషకరమన్నారు. అదే స్ఫూర్తిని గ్రామాలభివృద్ధి పట్ల చూపాలన్నారు. మండల పరిషత్ కి సంబంధించిన నిధులు అన్ని గ్రామాలకు ఖర్చు చేసేందుకు నిర్ణయించుకోవడం అభినందనీయమన్నారు. ఎంపిపి వెంకటలక్ష్మి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

స్వయం సహాయక సంఘాలకు శిక్షణ

ప్రజాశక్తి -అయినవిల్లి

స్వయం సహాయక సంఘాల మహిళలకు, విఒఎలకు విజన్ బిల్డింగ్ శిక్షణా కార్యక్రమం గురువారం మండల మహిళా సమాఖ్య నందు అధ్యక్షురాలు కె.సత్యదేవి అధ్యక్షతన నిర్వహించారు. మూడు రోజుల నుంచి జరుగుతున్న ఈ శిక్షణా కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాలు బలోపేతం, నాయకత్వం సామర్థ్యాల పెంపు, నిర్మాణాత్మక అసమానతలను అధిగమించడం తదితర అంశాలపై వెలుగు డిఆర్‌డిఎ ఎపిఎం ఎం.వెంకటేశ్వ రరావు శిక్షణ అందించారు. ఐదేళ్లలో వ్యాపార అభివృద్ధి వార్షిక కార్యాచరణ ప్రణాళిక తయారు చేయడంతో పాటు వాటి అమలకు తగు చర్యలు తీసుకోవడం, మహిళా సమాఖ్యలు మునుగడ సాధించే దిశగా నడిపించాల్సిన ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో మండల సమైక్య ప్రతినిధులు పి.సత్యవతి, బంగారమ్మ సిసిలు వెంకటలక్ష్మి, నరసామని, దుర్గ, లీగల్ కో-ఆర్డినేటర్ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

కైలాస రథం వితరణ

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని జొన్నాడ గ్రామ వాసుల సౌకర్యార్థం ఉచిత కైలాస రథాన్ని దాతలు వితరణ చేశారు. దీనిని గురువారం గ్రామ పెద్దలు ప్రారంభించారు. తమలంపూడి సత్యాలు రెడ్డి జ్ఞాపకార్థం అల్లుడు గొలుగూరి సత్తిరెడ్డి, అనంతలక్ష్మి దంపతులు, కుమారుడు తమలంపూడి హరిచంద్రారెడ్డి, వీరవేణి దంపతుల సౌజన్యంతో ఈ కైలాస రథాన్ని కొనుగోలు చేశారు. గ్రామంలో ఈ విధమైన సౌకర్యం ద్వారా అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని సత్యాల రెడ్డి కుటుంబ సభ్యులు తెలిపారు. గ్రామ పరిధిలోనే కాకుండా ఇతర గ్రామాల వారికి ఈ వాహనం అందుబాటులో ఉంటుందని, ఎవరైనా మరణిస్తే వారి మృతదేహాన్ని ఉచితంగా గోదావరి నది సమీపానికి తీసుకుని వెళ్లేందుకు ఉపయోగపడుతుందని వారు తెలిపారు. ఈ మేరకు వాహనాన్ని ఏర్పాటు చేసిన సత్యాలు రెడ్డి కుటుంబ సభ్యులను గ్రామ పెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి - అయినవిల్లి

అయినవిల్లి విఘ్నేశ్వర స్వామిని గురువారం కాకినాడకు చెందిన నరహరశెట్టి రవికృష్ణ కుటుంబ సభ్యులు దర్శించికుని పూజలు నిర్వహించారు అనంతరం విఘ్నేశ్వరస్వామి నిత్యాన్నదాన నిధికి రూ.25 వేలు విరాళంగా ఇచ్చినట్లు ఆలయ ఇఒ సత్యనారాయణ రాజు తెలిపారు వీరికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి, శేష వస్త్రాలతో సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని బహూకరించారు.

13న 'రామచంద్రపురం' మండల సమావేశం

ప్రజాశక్తి - రామచంద్రపురం

స్థానిక మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 13న శనివారం మండల కార్యాలయం లో ఎంపిపి అంబటి భవాని అధ్యక్షతన నిర్వహిస్తారని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.పద్మజ్యోతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 గంటలకు జరిగే ఈ సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు హాజరుకావాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

లాభదాయక పంటలు పండించాలి

ప్రజాశక్తి - రాజానగరం

పామాయిల్, కోకో, కొబ్బరి వంటి అధిక లాభాలు వచ్చే పంటలను పండి ంచుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు అన్నారు. రాజానగరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంహాల్లో 'వ్యవసాయం అనుబంధంగా పంట సరళి - సాగు ప్రణాళిక విధా నం'పై అవగాహన కార్యక్రమం గురువారం జరిగింది.

రహదారుల అభివృద్ధికి రూ.22.22 కోట్ల మంజూరు

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురం నియోజకవర్గంలోని పలు రోడ్ల అభివృద్ధికి రూ 22.22 కోట్లు మంజూరయ్యాయని మంత్రి వాసంశెట్టి సుభాష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజవర్గంలోని రామచంద్రపురం, కాజులూరు, కె.గంగవరం మండలాల్లోని 13 రోడ్ల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ ద్వారా రూ. 22.22 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని మంత్రి వివరించారు. మంజూరైన నిధులతో కాజులూరు మండలంలో రూ. 15.97 కోట్లతో తొమ్మిది రోడ్లు, కె.గంగవరం మండలంలో రూ. 4.76 కోట్లతో మూడు రోడ్లు, రామచంద్రపురంలో ఒక రోడ్డు రూ. 1.49 కోట్లతో నిర్మాణాలు చేస్తారని మంత్రి వివరించారు. నియోజవర్గంలో రోడ్ల సమస్య పరిష్కారవుతుందన్నారు.

నవోదయ మోడల్ టెస్ట్ నిర్వహణ

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

ఈనెల 13 జరిగే నవోదయ పరీక్షల నేపథ్యంలో ఆ పరీక్షలకు హాజరుకానున్న కపిలేశ్వరపురం ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులకు గురువారం స్థానిక కోరాటి వారి వీధి ప్రాథమిక పాఠశాలలో నవోదయ మోడల్ టెస్ట్ నిర్వహించారు. ఈ నమూనా పరీక్షలో ప్రథమ, ద్వితీయ, తృతీయ, స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు పరీక్ష నిర్వహించిన ఉపాధ్యాయులు సిహెచ్ టి.చంద్రమౌళి నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాలల హెచ్‌ఎంలు వై.కోటేశ్వరరావు, ఎస్.సత్యనారాయణ, సీనియర్ ఉపాధ్యాయులు ఐ.సూరిబాబు, మాచర టిజిటి వెంకట్రావు, ఉపాధ్యాయురాలు పిఎస్.ప్రియాంక పాల్గొన్నారు.

పాస్ పోర్ట్ పడిపోయినది

కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామానికి చెందిన చుక్క హర్షవర్ధన్ తండ్రి వెంకటరమణ అను నేను 10-11-2025 వ తేదీన నా పాస్‌పోర్ట్ నెం **C 9996066** ను తీసుకుని జిరాక్స్ నిమిత్తం లింగంపర్తి గ్రామం నుండి ఏలేశ్వరం వచ్చేసరికి నా పాస్ పోర్ట్ ఒరిజినల్ గల కవరు ఎక్కడో పడిపోయినది. నా పాస్ పోర్టు కొరకు చుట్టుపక్కల అంతా వెతికిన దొరకలేదు. దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్ కు ఇవ్వగలరు.

చుక్క హర్షవర్ధన్
తండ్రి వెంకటరమణ
లింగంపర్తి గ్రామం, ఏలేశ్వరం మండలం
కాకినాడ జిల్లా. సెల్:7396359444.

ప్రకటన

మా క్లయింటు డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం స్టివిల్ పేట నివాసి శ్రీ నందిక శ్యామ్‌సన్ గారి భార్య నాగమణి గారు మాకు యిచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

మా క్లయింటుకు వారి తల్లి గారైన శ్రీమతి వేమగిరి(పిల్లి)మార్తమ్మ భర్త సూరయ్య గారు ఆమె స్వాదీన హక్కు భుక్తంలో వున ఆలమూరు గ్రామంలో డోర్‌నెం.2-13 ప్రక్కన గల ఖాళీ నివాసస్థలం పొడవు 41"3, వెడల్పు 18" మొత్తం 83.32 చ.గ నివాస స్థలం ఆమె ఏకైక కుమార్తె అయిన మా క్లయింటుకు 27-10-2014న వీలునామా ద్వారా దాఖలు పర్చియున్నారు. సదరు స్థలం మాక్లయింటు హక్కుభుక్తంలో వున్నది. దానిపై ఎవరికి ఏవిధమైన హక్కులేదు అని యీ పత్రికా ప్రకటన ద్వారా తెలియపర్చడమైనది.

S.S.Subrahmanyam
N.Kalyani
Advocates, Ramachandrapuram

In the Court of the VI Additional District Judge at Kakinada
D.O.P.No. 135/2023
Between:-
Vasupalli (Seeram)Mary ...Petitioner
And
Seeram Lachanna ...Respondent
To. Seeram Lachanna S/o.Peda Simhadri @ SolemanRaju, R/o.D.No. 16-06-32, Thiridi vari veedhi, Dummula peta,Kakinada, Kakinada District.

పై నంబరు కేసులో పిటిషనరు తన భర్త అయిన మీపై విడాకులు కోరుతు పై పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు కేసులో శ్రీ కోర్టువారు ఎన్ని నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది.08-01-2026సం॥రం** తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **గం॥10.30ని॥లకు** స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను. లేనియెడల పై పిటిషను మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
K.Sanku Singh
Advocate, Kakinada
Cell.9848164808

ప్రకటన
మహారాజశ్రీ గౌరవ నియులైన జూనియర్ సివిల్ జడ్జ్ ప్రత్తిపాడు
I.A.No.1059/2023 O.s.No.303/2023
Between:-
బొట్టా నాగేశ్వర రావు ...ప్లైంటిఫ్
మరియు
పేపకాయల శ్రీనివాసరావు ...రెస్పాండెంట్స్

ప్లైంటిఫ్ అయిన నేను అనగా బొట్టా నాగేశ్వర రావు తండ్రి సత్తిబాబు రెస్పాండెంట్ అయిన పేపకాయల శ్రీనివాసరావు తండ్రి గంగరాజు, ఏలేశ్వరం గ్రామం ఏలేశ్వరం మండలం, కాకినాడ జిల్లా అను వారి పై O.S. కేసు నెం.303/2023 గా గౌరవ నియులైన జూనియర్ సివిల్ జడ్జ్ కోర్ట్ ప్రత్తిపాడు లో కేసు దాఖలు చేసి ఉన్నారు. పై నెంబర్ కేసులో కోర్టు వారి నుండి రెస్పాండెంట్‌కి ఎన్నిసార్లు నోటీసులు, సమన్లు పంపిన తీసుకోకుండా కాలయాపన చేస్తునారు. రెస్పాండెంట్ హాజరు నిమిత్తం గౌరవనీయ కోర్టు వారు కేసు వాయిదా **18-12-2025వ** తేదీన వేసిఉన్నారు. **ది.18-12-2025వ** తేదినా రెస్పాండెంట్ స్వయంగా కాని ప్లీడరు గారు ద్వారా కానీ కోర్టుకి హాజరై తమ ఆక్షేపణలు తెలియచేసుకోవలసిందిగా ఆ విదంగా హాజరు కాకుండా ఆక్షేపణలు తెలియచేయని యెడల రెస్పాండెంట్ పరోక్షమున కేసు తీర్మానించబడునని కోర్టు వారి ఆర్డర్ పై ఈ ప్రకటన ద్వారా తెలియచేయుడమైనది.
(శ్రీ కోర్టువారి ఆర్డర్ పై)
N.V.V.S.S.N.L.DEVI
Advocate, Yeleswaram
Cell.9989359545

మహారాజశ్రీ 9వ అదనపు జిల్లా కోర్టు మరియు ఫ్యామిలీ కోర్టు రాజమహేంద్రవరం,తూ॥గో॥జిల్లా
I.A.No.84/2025, I.A.No.85/2025 in O.S.No.101/2018
Between:-
Nekkanti Subbarao ...Petitioner
And
Bhavana Dhanya Lakshmi and Othersm ...Respondents
To.
R8. గుంటూరు ప్రవీన్ రాజు తండ్రి వరహాలరాజు డోర్‌నెం.1-105, ఈతకోట, రావులపాలెం మండలం, అంబేడ్కర్ కోనసీమ జిల్లా.
(వాది తరపున దాఖలు చేసిన కోర్టు నోటీసు)
పై గ్రంధంలలో మీకు కోర్టు ద్వారా పంపించిన నోటీసులు అందుకొనక కాలయాపన చేయుచున్నందువల్ల శ్రీ కోర్టువారు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు ఆర్డర్ చేసియున్నారు. మీరు విచారణకు **ది.17-12-2025** తారీఖున ఉదయం **10.30** గంటలకు స్వయంగా గాని వకీలు ద్వారాగాని హాజరు అయ్యి మీ అభ్యంతరాలు శ్రీ కోర్టువారికి తెలియజేయనిచో పై కోర్టు వారు మీ పరోక్షమున తీర్పుచెప్పుదురు.
J.V.Subbarao
Advocate, Rajahmhendravaram
Cell.9603743319

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జివారి కోర్టు రాజమహేంద్రవరం
M.V.O.P.No.592/2023
Between:-
Ganja Surya Devi ...Petitioner
And
Dimmila Yegllayya and Others ...Respondents
R1. Dimmila Yegllayya, S/o.Dimmila Narayadu, Hindu, Male, aged 55years, Driver of Tipper Lorry bearing No.AP 39 UM 1679. R/o.D.No.4-138, S.C.Colony, Vannepudi Village, Gollaprolu Mandal, Kakinada District,A.P. ...1st Respondent
పై నంబరు పిటిషన్‌లో1వ రెస్పాండెంట్ అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు.కావున **ది.23-12-2025** సం॥రం తేదీ ఉదయం **10.30ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్ మీకు పరోక్షముగా శ్రీ కోర్టువారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
సి. హెచ్.వెంకటరెడ్డి
రాజమండ్రి అడ్వకేట్, రాజమండ్రి
11-12-2025 సెల్.9908840499

పిటిషన్ నోటీసు ప్రకటన
మహారాజశ్రీ పెద్దాపురం ప్రిన్సిపల్ జడ్జి(జూనియర్ డివిజన్) కోర్టు వారి సముఖమునకు
EA.No.108/2025 in E.P.No.112/2011 in OS.No.159/1990
Between:-
స్వామి ఓంకరనందగిరి(డైడ్)మరియు మరికొందరు
...పిటిషనర్స్/D.H.R No.2
మరియుProposed Parties
మరియు
గుడివాడ కొండయ్య(డైడ్)మరియు మరికొందరు
...రెస్పాండెంట్లు/JDRs
మరియుProposed Parties
R 20. పెనుమాక వెంకట లక్ష్మి, భర్త బుజ్జి, డోర్‌నెం.3-2-16, రాగంపేట పుంత రోడ్, పెద్దాపురం.
R 21. యెర్ర దుర్గ భర్త దుర్గ, డోర్‌నెం.3-2-16, రాగంపేట పుంత రోడ్, పెద్దాపురం.
పిటిషనర్స్ పై నెంబరు అమలు గ్రంథంలో EA.No.108/2025 నెంబరున మీ పైన పిటిషన్ దాఖలు చేసినందున అందుకు మీ ఆక్షేపణలు తెలియచేయుటకు మీరు పైకోర్టు వారి ఎదుట ది.19-12-2025 తేది ఉదయం గం10.30ని॥లకు హాజరు కావలెను. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానం చేయుదురని తెలియచేయడమైనది.
చావలి కృష్ణారావు
పిటిషనర్స్ తరుపున అడ్వకేట్
పెద్దాపురం, సెల్.9866733570

పిటిషన్ నోటీసు ప్రకటన
మహారాజశ్రీ పెద్దాపురం ప్రిన్సిపల్ జడ్జి(జూనియర్ డివిజన్) కోర్టు వారి సముఖమునకు
EA.No.109/2025 in E.P.No.112/2011 in OS.No.159/1990
Between:-
స్వామి ఓంకరనందగిరి(డైడ్)మరియు మరికొందరు
...పిటిషనర్స్/D.H.R No.2
మరియుProposed Parties
మరియు
గుడివాడ కొండయ్య(డైడ్)మరియు మరికొందరు
...రెస్పాండెంట్లు/JDRs
మరియుProposed Parties
R 20. పెనుమాక వెంకట లక్ష్మి, భర్త బుజ్జి, డోర్‌నెం.3-2-16, రాగంపేట పుంత రోడ్, పెద్దాపురం.
R 21. యెర్ర దుర్గ భర్త దుర్గ, డోర్‌నెం.3-2-16, రాగంపేట పుంత రోడ్, పెద్దాపురం.
పిటిషనర్స్ పై నెంబరు అమలు గ్రంథంలో EA.No.109/2025 నెంబరున మీ పైన పిటిషన్ దాఖలు చేసినందున అందుకు మీ ఆక్షేపణలు తెలియచేయుటకు మీరు పైకోర్టు వారి ఎదుట ది.19-12-2025 తేది ఉదయం గం10.30ని॥లకు హాజరు కావలెను. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానం చేయుదురని తెలియచేయడమైనది.
చావలి కృష్ణారావు
పిటిషనర్స్ తరుపున అడ్వకేట్
పెద్దాపురం, సెల్.9866733570

మహారాజశ్రీ సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) అమలాపురం వారి కోర్టులో
EP.No.26/2025 in OS.No.28/2020
Between:-
పెచ్చెట్టి ఉమామహేశ్వరి భర్త ఆనందరావు సూర్యనగర్ అమలాపురం ...పిటిషనరు/DHR
మరియు
పెచ్చెట్టి సుమలత భర్త వెంకట దుర్గాప్రసాద్, సూర్యనగర్ అమలాపురం ...రెస్పాండెంట్/JDR
వేలం ప్రకటన
దావా డిక్రిబాకీ వసూలు నిమిత్తం JDR తాలూకు పిటిషను షెడ్యూలు ఆస్తిని ది.29-12-2025 సం॥తేదిన ఉదయం గం10.30ని॥లకు పైన తెల్పిన వారి కోర్టులో వేలం వేయబడును. వేలం పాటలో పాల్గొన దలచినవారు పిటిషనరు న్యాయవాదిగారిని గాని, కోర్టు అమీనా వారిని గాని సంప్రదించి పాట షరతులు తెలుసుకొనవలెను.
షెడ్యూలు
డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా Erstwhile తూర్పుగోదావరి జిల్లా అమలాపురం సబ్‌రిజిస్ట్రేరీ ఆఫీసు అమలాపురం మున్సిపాలిటి సూర్యనగర్ ఏరియా 235 చ.గ.స్థలం R.S.No. 466/2 అందలి R.C.C.డాబా Bearing యింటినెం.5-4-58/6నకు హద్దులు.
తూర్పు : పుచుల నాగ వెంకట వర ప్రసాద్‌రావు స్థలం, **దక్షిణం** : బాలసదన్ కు చెందిన ఉమెన్ మరియు ఛైల్డ్ డవలప్‌మెంట్ డిపార్టుమెంట్ ప్రహరీగోడ, **పడమర** : 18 అడుగుల వెడల్పు బండిదారి బాలసదనుకు చెందిన ఎ.పి.స్టేట్ గవర్నమెంట్ ఛైల్డ్ డవలప్‌మెంట్ డిపార్టుమెంట్ **ఉత్తరం** : యల్లమెల్లి సత్యనారాయణ యిల్లు
యీ హద్దుల మధ్య 235 చ.గ.స్థలం అందలి R.C.C.బిల్డింగ్ యూజిమెంట్ హక్కులు, మార్గములు, నీటి మార్గములు సర్వం సహా
DHR. Value. Rs.30,00,000
అమీనా విలువ Rs.50,00.000
కుడుపూడి అశోక్
అమలాపురం పిటిషనరు తరపు న్యాయవాది
ది.11-12-2025 అమలాపురం

తుని పురపాలక సంఘం
ఆర్.ఒ.సి. నెం. 388/2017/ఇ1 తేది.11-12-2025
"ఇ" ప్రొక్యూర్మెంట్ టెండర్ నోటీసు
తుని పురపాలక సంఘము నందు సాధారణ నిధులతో 2 పనులు మరియు హెచ్.ఎమ్. & ఎఫ్.డబ్ల్యు. (యూ.పి.హెచ్.సి) నిధుల నుండి 1 పని చేపట్టి పూర్తి చేయుటకు "ఇ" ప్రొక్యూర్మెంటు ప్లాటుఫారంపై టెండరు ఆహ్వానించడమైనది. సదరు టెండరుకు సంబంధించిన ఇతర వివరములు ది. 12-12-2025 ఉదయం గం॥ 11.00 నుండి www.apeprocurement.gov.in వెబ్‌సైట్‌లో చూడగలరు.
సంప్రదించవలసిన చిరునామా:
తుని మున్సిపాలిటీ, ఫోన్ నెం. 9849905806, 9849919375, 0885-4-253506,
email : tunimunicipality@gmail.com
సం/- ఎ.వెంకటరావు, కమిషనరు, తుని పురపాలక సంఘం